# సామాజిక సాధికార యాత్రకు అపూర్వ స్పందన

- హోరెత్తిన జై జగనన్న నినాదాలు
- మంత్రుల బస్సు యాత్ర విజయవంతం
- గోపన్నపాలెంలో వైఎస్సార్ సీపీ శ్రేణుల సందడి

పెదవేగి/ పెదపాడు: దెందులూరు నియోజకవర్గం గోపన్నపాలెంలో ఆదివారం నిర్వహించిన వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతమైంది. ఏలూరు-జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారి పండుగ వాతావరణాన్ని తలపించింది. రోడ్లకు ఇరువైపులా మూడు రంగుల వైఎస్సార్ సీపీ జెండాలతో పార్టీ శ్రేణులు సందడి చేశారు. సోమవరప్పాడు నుంచి గోపన్నపాలెం సభా ప్రాంగణం వద్దకు నియోజకవర్గంలోని పెదవేగి, పెదపాడు, దెందులూరు, ఏలూరు రూరల్ మండలాల నుంచి భారీ సంఖ్యలో మహిళలు, నాయకులు, పార్టీ శ్రేణులు చేరివచ్చారు. వైఎస్సార్ సీపీ జెండాలు రెపరెపలాడాయి. పార్టీ శ్రేణులు జై జగనన్న, జైజై వైఎస్సార్ సీపీ అంటూ నినాదాలతో నాయకులు హోరెత్తించారు. తొలుత స్థానిక ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని పార్టీ శ్రేణులు తమ భుజాలపై ఎత్తుకుని, ప్రధాన రహదారి నుంచి సభాప్రాంగణం వద్దకు మోసుకుని వచ్చారు. అనంతరం డాక్టర్ వైఎస్సార్, జ్యోతిరావు పూలే, బాబూ జగ్జీవన్‌రామ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్, విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభా ప్రాంగణంలో భారీ జన సందోహం నడుమ సాగిన సామాజిక సాధికార బస్సు యాత్ర పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపింది. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో హాజరైన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదర్శవంతమైన పాలన సాగిస్తూ ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చారని అన్నారు. వైఎస్సార్ సీపీ మ్యానిఫెస్టో, అమలైన తీరును దృశ్య రూపంలో ఆయన ప్రజలకు చూపించారు. వైఎస్సార్ సీపీ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగనన్నకు దక్కుతుందని ఆయన అన్నారు. అనంతరం చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చని తీరును ఎమ్మెల్యే పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు వివరించారు.



ర్యాలీలో వైఎస్సార్ సీపీ శ్రేణుల ఉత్సాహం



సామాజిక సాధికార బస్సు యాత్రలో పాల్గొన్న మంత్రులు

**అర్హులందరికీ ఇళ్ల స్థలాలు**

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అక్కా చెల్లెమ్మలకు రుణ మాఫీ, రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలు అందించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. దెందులూరు నియోజకవర్గంలో 11వేల మందికి ఇళ్ల స్థలాలు, 18 వేల మందికి ఇంటి రుణాలు అందించామని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి వివరించారు. మా నమ్మకం నువ్వే జగన్ అంటూ ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని ఆయన చెప్పారు. నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి, ఇళ్ల స్థలాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో పోటీకి వస్తావా అంటూ చింతమనేనికి అబ్బయ్యచౌదరి సవాల్ విసిరారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో 50 వేల మెజార్టీతో వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడడం ఖాయమన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్రకు వేలాది మంది తరలివచ్చి విజయవంతం చేసినందుకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏపీ ఆయిల్‌ఫెడ్ రైతు కమిటీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి ఆళ్ళ సతీష్‌చౌదరి, జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, దెందులూరు జెడ్పీటీసీ, ఎస్సీ ఎస్టీ మోనిటరింగ్ కమిటీ సభ్యురాలు నిట్టా లీలానవకాంతం, పెదవేగి ఎంపీపీ తాతా రమ్య, పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, వడ్డి కార్పొరేషన్ డైరక్టరు ఘంటసాల ప్రభాకరరావు, నాయకులు పీవీ రావు, ముంగర సంజీవ్‌కుమార్, పామర్తి అచ్యుత్‌గౌడ్, తొంటా త్రిమూర్తిగౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, ఏలూరు మండల పార్టీ అధ్యక్షులు తేరా ఆనంద్, కొప్పాక సొసైటీ చైర్‌పర్సన్ చళ్ళగొళ్ల భూస్వామి, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు తేరా ఆనంద్, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యులు కత్తుల రవికుమార్, మోరు రామరాజు, పులవర్తి దేవానంద్, తోట పద్మారావు, మండల కొండలరావు, సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి, కుమార్, ఎంపీటీసీలు ఏనుగు అంజలీప్రసాద్, సువ్వా ప్రభుదాసు, సంబంగి శ్రావణ్‌కుమార్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మంత్రి కారుమూరి, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం



వేదికపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి



వేదికపై ఆశీనులైన రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు

### జన సునామీలో టీడీపీ కొట్టుకుపోతుంది



దెందులూరు నియోజకవర్గ ప్రజలకు భరోసా ఇచ్చిన వ్యక్తి కొఠారు అబ్బయ్యచౌదరి. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి అనేక పథకాలను ప్రవేశపెట్టిన అమలు చేశారు. మ్యానిఫెస్టోలో 95 శాతం హామీలు సీఎం జగన్ నెరవేర్చారు. జన సునామీలో టీడీపీ కొట్టుకుపోవడం ఖాయం.

– మోరు రామరాజు, వైఎస్సార్ సీపీ నేత

### దేశానికి సీఎం జగన్ పాలన ఆదర్శం



సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న టీడీపీ దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలి. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచి, పాలనలో దేశానికి ఆదర్శంగా సీఎం జగన్ నిలిచారు. మాయ మాటలతోనే కాలం వెళ్లదీస్తున్న టీడీపీ, ఎల్లోమీడియా కుట్రలను ప్రజలు గుర్తించాలి.

– మేకా లక్ష్మణరావు ఏఎంసీ మాజీ చైర్మన్

### గతంలో నియోజకవర్గంలో రాక్షస పాలన



2019 ఎన్నికల ముందు నియోజకవర్గంలో రాక్షస పాలన సాగింది. ఎన్నికల ముందు ప్రగల్భాలు పలికిన చింతమనేనిని కొఠారు అబ్బయ్యచౌదరి మట్టి కరిపించారు. మంచి పనులు చేస్తే ప్రజలు ఆదరిస్తారనడానికి అబ్బయ్యచౌదరి నిలువెత్తు నిదర్శనం. నియోజకవర్గంలో రూ. 2,800 కోట్లతో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించారు.

– తేరా ఆనంద్, ఏలూరు మండల అధ్యక్షుడు

### అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా



అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లగా భావించి రాష్ట్రాన్ని సీఎం వైఎస్ జగన్ అభివృద్ధి చేశారు. ప్రజలకు నేరుగా పథకాలు అందించడంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి సఫలీకృతుడయ్యారు. అబ్బయ్యచౌదరి ప్రజల మధ్య ఉంటూ, వారి సంక్షేమంకోసం పాటు పడుతున్నారు. వైఎస్సార్ సీపీని మళ్లీ గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది.

– పీవీ రావు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు

### అన్ని వర్గాల ప్రజలకు అండగా సీఎం జగన్



కులం, మతం, పార్టీ వంటి ఏ భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి. ఆయన అడుగుజాడల్లో దెందులూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారు. విద్య, వైద్య రంగాలకు పెద్ద పీట వేస్తూ వేలాది కోట్ల నిధులు కేటాయిస్తున్నారు.

– ఘంటా ప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షుడు

## 1 నుంచి కోదండ రామాలయ ప్రతిష్ఠ మహోత్సవాలు

భీమడోలు: భీమడోలు పంచాయతీ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు వైఖానస ఆగమన శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ స్తపతి, తిరుమల తిరుపతి దేవస్థానం ఆగమ పండితులు రావిపాటి వెంకటప్రసాద్ అన్నారు. భద్రాద్రి సీతా రామచంద్రస్వామి ఆలయంలో కొలువైన సీతారామచంద్రస్వామి రూపంలో ఉండే విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు నవంబర్ 1 నుంచి పూజలు ప్రారంభం కానున్నాయని, 4న ఆలయంలో సీతారామచంద్ర లక్ష్మణ సమేత హనుమ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. భక్తులు, గ్రామస్తుల ఆర్థిక సాయంతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా నిర్మించారు. సోమవారం సీతారామ చంద్ర లక్ష్మణ సమేత హనుమ విగ్రహాలను మేళతాళాలతో మంగళ వాయిద్యాల నడుమ టాక్టర్‌పై వీధుల్లో ఊరేగింపు నిర్వహించి ఆలయానికి తీసుకుని వచ్చారన్నారు. ఈ సందర్భంగా స్తపతి వెంకటప్రసాద్ మాట్లాడుతూ నవంబర్ 1 నుంచి బుధవారం విఘ్నేశ్వర పూజతో ప్రతిష్ఠ కార్యక్రమాలను ప్రారంభిస్తామని తెలిపారు. ఆలయ నిర్మాణ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.



భీమడోలులో సర్వాంగ సుందరంగా ముస్తాబైన కోదండ రామాలయం



విగ్రహాలను ట్రాక్టర్‌పై ఆలయానికి తరలిస్తున్న భక్తులు

### నేడు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

గణపవరం: ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఈనెల 31వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు గణపవరం మండలం పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తారు. ఎన్ఆర్ఈజీఎస్, జిల్లా పరిషత్, సచివాలయ భవనాల నిర్మాణం, మండల పరిషత్ నిధులు వినియోగంపై, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్, గృహనిర్మాణశాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులతో పాటు సంబంధిత అధికారులు ఈ సమీక్షలో పాల్గొంటారు.

### నేడు ఉంగుటూరులో ఎమ్మెల్యే వాసుబాబు పర్యటన

ఉంగుటూరు: ఉంగుటూరు రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్యే వాసుబాబు ప్రారంభిస్తారని ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక పాఠశాల-1 వద్ద నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుబాబు పాల్గొంటారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు,నాయకులు పాల్గొనాలని ఎంపీపీ కోరారు.

### క్రైస్తవులపై దాడులు అరికట్టాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): దేశంలో క్రైస్తవులపై ఇటీవల దాడులు పెచ్చుమీరిపోతున్నాయని అటువంటి దాడులను అరికట్టి వారికి రక్షణ కల్పించాలని నగరానికి చెందిన పులువురు క్రైస్తవ సంఘ కాపరులు డిమాండ్ చేశారు. ఆదివారం కేరళ రాష్ట్రంలో క్రైస్తవులపై అనైతికంగా జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం నగరంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. తోట ఎడ్వర్డ్ మాట్లాడుతూ క్రైస్తవులకు రక్షణగా నూతన చట్టాలు రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సంఘపెద్ద చుట్టుమాల మరియదాస్, చుట్టుమాల శాంతయ్య, పాలపర్తి జైపాల్, కోరు అనూష, ముక్కెల్లి విజయ, పుల్లా మమత, మెండెం శైలు, మెక్కెల్లి కమల పాల్గొన్నారు.

## పేదల చెంతకు ప్రభుత్వ వైద్యం

గణపవరం: పేద, మధ్య తరగతి ప్రజలకు అందని ద్రాక్షగా ఉన్న వైద్యాన్ని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చి వారికి పూర్తి ఆరోగ్య భద్రత కల్పించిందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. సోమవారం గణపవరం మండలం కోమర్రులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వాసుబాబు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గ్రామాల్లో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తోందని, ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ప్రతి వైద్యశిబిరంలో నిపుణులైన నలుగురు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తున్నారని అన్నారు. నాడు- నేడు పథకంలో ప్రభుత్వ ఆస్పత్రుల రూపురేఖలను మారాయని, ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు, 24 గంటలూ వైద్య సేవలు, ప్రతి మండలానికి రెండు పీహెచ్‌సీల ఏర్పాటు తదితర కార్యక్రమాలతో ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఐసీడీఎస్ అధికారులు ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్‌ను సందర్శించారు. ఎంపీడీవో జ్యోతిర్మయి, తహసీల్దార్ పమ్మి లక్ష్మి, ఈవోపీఆర్డీ సత్యనారాయణ, ఎంఈవోలు పి.శేషు, జి.బాలయ్య, సర్పంచ్ కేశవరపు శైలజ, ఎంపీటీసీ సభ్యురాలు వడ్డి సీతామహాలక్ష్మి, డి.కె.వల్లి సర్పంచ్ తూము వీరవేణి, వైస్సార్ సీపీ నాయకులు వెంకటేశ్వరరావు, వడ్డి ఉమ పాల్గొన్నారు. పీహెచ్‌సీ వైద్యులు ప్రియాంక, ప్రత్యేక వైద్య నిపుణులు రషీద్, చైతన్య కిరణ్ వైద్య పరీక్షలు నిర్వహించారు. 300 మంది రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు అందజేశారు.





కోమర్రులో ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుబాబు

## కబడ్డీగూడెంలో పోలీస్ తనిఖీలు

ఏలూరు (టూటౌన్): జిల్లా ఎస్పీ డి.మేరిప్రశాంతి, డీఎస్పీ జి. శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఏలూరు టూటౌన్ సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎస్సై శుభశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక కబడ్డీగూడెంలో సోమవారం రాత్రి కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. నాటుసారా తయారీ, అమ్మకాలను నివారించడం, బెల్ట్ షాపుల్లో అమ్మకాల నివారణకు, రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన ఖైనీ, గుట్కా, వివిధ పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై షాపుల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా టూటౌన్ ఎస్సై శుభశేఖర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి హానికి కలిగించే పొగాకు ఉత్పత్తులను, నాటుసారా తయారీ అమ్మకాలను అడ్డుకుంటామని తెలిపారు. మద్యం అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

**దివ్యాంగుల అర్జీల పరిష్కారంపై కలెక్టర్ అభినందన**

ఏలూరు(మెట్రో): జిల్లాలో జగనన్నకు చెబుదాం, స్పందనలో అందిన అర్జీల పరిష్కారంలో చొరవచూపిన అధికారులను కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 16 మంది దివ్యాంగులకు ఉపకరణాలను కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందనలో అందిన అర్జీల పరిష్కారంలో అత్యంత శ్రద్ధచూపిన వారిని అభినందించడంతోపాటు సంబంధిత అర్జీదారులకు ఆయా పరిష్కార పత్రాలను అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగుల అర్జీల పరిష్కారంలో భాగంగా ల్యాప్‌టాప్‌లు నలుగురికి, ట్రై సైకిళ్లు ఐదుగురికి, టచ్ ఫోన్ ఒకరికి, వీల్ చైర్లు ముగ్గురికి, హియరింగ్ మిషన్లు ఇద్దరికి, ఊతకర్ర ఒకరికి, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా విభిన్న ప్రతిభావంతులు సంక్షేమశాఖ ఉప సంచాలకులు జీసీహెచ్ ప్రభాకర్, జీఎస్ డబ్ల్యూఎస్ నోడల్ ఆఫీసర్‌ను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఏలూరు కలెక్టరేట్‌లో దివ్యాంగులకు ఉపకరణాలు అందజేస్తున్న కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

**భవన నిర్మాణ పనులు వేగవంతం చేయండి**

ఏలూరు(మెట్రో): జిల్లాలో ప్రాధాన్యతా భవనాల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని 15 రోజులకు 100 భవనాల చొప్పున నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం ప్రాధాన్యత భవనాల నిర్మాణ ప్రగతి, నాడు-నేడు, గృహనిర్మాణం, జల్ జీవన్ మిషన్, గ్రామీణ ఉపాధి హామీ పథకం తదితర కార్యక్రమాల అమలుకు సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రాధాన్యత భవనాల నిర్మాణ లక్ష్యాలను కలెక్టర్ నిర్దేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ సచివాలయ భవనాలు, ఆర్బీకే, వెల్‌నెస్ కేంద్రాల భవనాలను 15 రోజులకు 100 భవనాల చొప్పున నిర్మాణాలు పూర్తి చేసేలా లక్ష్యాలను నిర్దేశించామని, నిర్మాణ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. జిల్లాలో నిర్మాణం పూర్తయిన భవనాలను సంబంధిత శాఖలకు వెంటనే అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు. జగనన్న ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలోని అన్ని జగనన్న లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ సుబ్బారావు, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్.ఈ లు వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, డ్వామా పీడీ రాము, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## క్లుప్తంగా

### ఏలూరు డీఎల్‌పీఓగా ఏబీపీవీ లక్ష్మి నియామకం



ఏబీపీవీ లక్ష్మి

దెందులూరు: దెందులూరు ఎంపీడీఓగా పనిచేస్తూ పదోన్నతిపై ఏబీపీవీ లక్ష్మి ఏలూరు డీఎల్‌పీఓగా సోమవారం నియమితులయ్యారు. దీనిపై కలెక్టర్ వె.ప్రసన్నవెంకటేష్ లిఖితపూర్వక ఆదేశాలు జారీచేశారు. ఆదివారం సాయంత్రం దెందులూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఏబీపీవీ లక్ష్మి మాట్లాడుతూ దెందులూరు ఎంపీడీఓగా పనిచేసిన కాలంలో తన విధి నిర్వహణలో ప్రోత్సహించి సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల ప్రజలు, ఎన్‌జీఓలు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

### మట్టి శివలింగాల తయారీ స్ఫూర్తిదాయకం

దెందులూరు: దెందులూరు బీఆర్‌డీ నర్సింగ్ కళాశాలలో సోమవారం చిన్న మట్టి శివలింగాల తయారీ కార్యక్రమాన్ని తపన స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ గారపాటి సీతారామాంజనేయచౌదరి పరిశీలించారు. కళాశాల కరస్పాండెంట్ సుగ్గిశెట్టి నూకరాజు, డైరెక్టర్ సత్యనారాయణ నవంబర్ 2 వరకు చిన్న శివలింగాలను శ్రీ రామదండు ఆధ్వర్యంలో గ్రామంలోని భక్తులు తయారు చేస్తున్నారన్నారు. తయారు చేసిన శివలింగాలను కాశీకి పంపిస్తామని వివరించారు. గారపాటి చౌదరి చిన్నశివలింగాలు తయారు చేస్తున్న భక్తులను, చేయిస్తున్న శ్రీరామదండు నాయకులను అభినందినంచారు. ఆయన వెంట రైల్వేబోర్డు మెంబర్ చైతన్య, మండల బీజేపీ అధ్యక్షుడు గోపాల్, కేశవ, నర్సింగ్ కళాశాల సిబ్బంది ఉన్నారు.

### పౌరహక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలి



కాశిపాడులో పౌరహక్కుల సమావేశంలో మాట్లాడుతున్న మంగరాజు

గణపవరం: పౌరహక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అధికారులంతా చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యుడు చీకటిమిల్లి మంగరాజు అన్నారు. మంగళవారం గణపవరం మండలం కాశిపాడులో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పౌరహక్కులపై ప్రభుత్వం విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ కేసుల నియంత్రణకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గణపవరం ఎస్సై వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్, వీఆర్వో మాజీ సర్పంచ్ సిల్వెస్టర్‌రాజు పాల్గొన్నారు.

### క్రీడా పోటీల్లో కైకరం విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న కైకరం జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

ఉంగుటూరు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో కైకరం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. తాడేపల్లిగూడెం జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో అండర్-14 విభాగంలో చెస్ పోటీల్లో విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం గుళ్ళ ప్రసాదరావు తెలిపారు. చెస్ విభాగంలో పందిరి రోజా, ఖోఖో విభాగంలో నెక్కల లాస్యశ్రీ, ఈదుపల్లి భరత్, బాల్ బాడ్మింటన్‌లో పైడి పద్మావతి ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు జి.నాగసుధ, ఈ.పాపాయమ్మలను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, పేరెంట్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

### నేడు అడవికొలనులో అయ్యప్ప మహా పడి పూజ



అయ్యప్ప మహా పడిపూజ కోసం నిర్మిస్తున్న భారీ వేదిక

నిడమర్రు: అడవికొలను ప్రధాన కూడలిలో మంగళవారం అయ్యప్ప స్వామి మహా పడి పూజకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పడి పూజను గురుస్వామి గోలి వీరవెంకట సత్య సూర్య శ్రీనివాసరావు (నాని) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. జిల్లాలో వివిధ పీఠాలకు చెందిన 1,400 మంది అయ్యప్ప మాలాధారులు ఈ పూజలో పాల్గొంటారని నిర్వాహకులు గోలి విశ్వేశ్వరరావు తెలిపారు. ఈ పూజ కోసం భారీ వేదికను నిర్మించారు. 18 పడిమెట్లకు ప్రత్యేక అలంకరణ చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబుతోపాటు జిల్లాలో ప్రముఖులు పాల్గొంటారని నిర్వాహకులు గోలి విశ్వేశ్వరరావు తెలిపారు.